ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
సోమవారం | 4 | మార్చి | 2024 పేజీలు: 7

5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో వ్యాధి బారిన పడకుండా

# పోలియో చుక్కలు వేయించాలి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



2



పేద ప్రజలకు ఇచ్చిన హామీలను 90 రోజుల్లోనే

# అమలు చేస్తున్నాం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి,500 రూపాయలకు ఎల్పిజి సిలిండర్ పథకాలను అమలు చేస్తున్నాం నల్గొండ జిల్లాలో గృహ జ్యోతి లబ్ధిదారులు లక్ష 82 వేలు మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వనున్నాం

**- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ మార్చి 03(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుండి అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్ బిల్లులు రావడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని 90 రోజుల్లోనే అమలు చేస్తున్నామని తెలిపారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, గృహజ్యోతి పథకం

..మిగతా 2లో

# నిండు జీవితానికి రెండు చుక్కలు

రెండు పల్స్ పోలియో చుక్కలు వేసి పిల్లల భవిష్యత్ కాపాడాలి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి,మార్చ్ 3 (ప్రజాజ్యోతి): ఆదివారం నుండి ప్రారంభమయిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.భారతదేశం 2012 లోనే పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందిందని, అయినా మన పక్క దేశాల్లో పోలియో వ్యాధి సంబంధించిన వైరస్ ఉన్నందున మన దేశం ముందు జాగ్రత్త చర్యలో భాగంగా మాస్ పోలియో చుక్కల కార్యక్రమంలో 0-5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమం విజయవంతంతోనే మన పిల్లల ఆరోగ్య భవిష్యత్తు ఆధారపడి ఉందని అందువలన ప్రజలు స్వచ్ఛంద సంస్థలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి 0-5 సంవత్సరాల తమ పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే మాట్లాడుతూ... జిల్లాలో 63,405 మంది 0- 5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని, వీరందరికి వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈరోజు ఎవరైనా పల్స్ పోలియో చుక్కలు వేయబడని చిన్నారులకు తిరిగి రేపు 4, 5 తేదీలలో

..మిగతా 2లో

# క్రీడలు శారీరక వికాసంతో పాటు ఐకమత్యాన్ని చాటుతాయి

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

దామరచర్ల,మార్చి 03, ( ప్రజా జ్యోతి ): క్రీడలు శారీరక మానసిక వికాసంతో పాటు ఐకమత్యాన్ని చాటుతాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ):అన్నారు. ఆదివారం దామచర్ల మండలంలోని వాడపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామీణ యువకులు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, అత్యంత ప్రతిభతో ఊరికి, రాష్ట్రానికి ఈ దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ యువకులు ప్రతిభను వెలికి తీసేందుకు టోర్నమెంటు ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు గ్రామంలో క్రీడాకారుల కోసం గ్రౌండ్ ఏర్పాటు చేయాలంటూ ఎదురుచూస్తుండగా బి ఎల్ ఆర్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గ్రామానికి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎల్వి సత్యనారాయణ, సుబ్బయ్య, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





# నిండు జీవితానికి రెండు చుక్కలు

**మొదటి పేజీ తరువాయి...**

ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేయడం జరుగుతుందని, 0–5 సంవత్సరాల వయసు గల తమ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని, పోలియో నివారణకు కృషి చేయాలని కోరారు. ఎవరైనా దుష్ప్రభావాలకు జరిగినట్లయితే సంబంధిత వైద్యాధికారికి వెంటనే తెలియపరచి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది అందరి వద్ద వైద్యాధికారులు, జిల్లా వైద్యాధికారి ఫోన్ నెంబర్లు ఉంచుకోవాలన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి మాట్లాడుతూ.. వ్యాక్సిన్ తగినంత టెంపరేచర్ లో ఉండేటట్లు కోల్డ్ చైన్ సిస్టం పాటించేలా సంబంధిత సూపర్వైజర్లు చుక్కల కేంద్రాలను సందర్శించి మానిటరింగ్ చేయాలన్నారు. అలాగే ఇటుక బట్టి,నూతన భవనాల నిర్మాణం దగ్గర ఉన్న పిల్లలకి కూడా వ్యాక్సిన్ వేయాలన్నారు. రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన చుక్కల కేంద్రాల లోని స్వచ్ఛంద కార్యకర్తల ద్వారా ప్రయాణించే 0–5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. ఈరోజు సాయంత్రం వరకు 100% లబ్దిదారులకు చుక్కలు వేసేలా చూడాలన్నారు.కార్యక్రమం ముగిసే వరకు 60868 (96%) 0–5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరిగిందని జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా.వంశీకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.సి. హెచ్.ఎస్ డా.చిన్నా నాయక్,మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,వార్డ్ కౌన్సిలర్లు సాయిరాం,కైరంకొండ వెంకటేష్,లక్ష్మి సతీష్ యాదవ్, వైద్య సిబ్బంది,ప్రజా ప్రతిని ధులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

పెన్ పహాడ్ మండలం మార్చి 03(ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత%శీ% బోధిస్తున్న ఉపాధ్యాయుడుఎం వెంకన్న ఆదివారం సాయంత్రం పెన్ పహాడ్ నుండి సూర్యాపేటకు బైక్ మీద వెళుతుండగా సింగారెడ్డి పాలెం డబుల్ బెడ్రూమ్ ఎదురుగా ఉన్న రోడ్డు స్పీడ్ బ్రేకర్ కు బైక్ స్టాండ్ తగిలి తలకు తీవ్ర గాయాలయ్యాయి అని స్థానికులు తెలియజేశారు.అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు.

# తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి



తిరుమలగిరి మార్చి 3 (ప్రజా జ్యోతి):తిరుమలగిరి మండలం పరిధిలోని తొండ గ్రామానికి చెందిన ఈ రెంటి యాదగిరి వయసు 50 సంవత్సరాలు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులకు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# పేద ప్రజలకు ఇచ్చిన హామీలను 90 రోజుల్లోనే అమలు చేస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి...**

కింద 200 రూపాయల లోపు బిల్లులు వచ్చిన అర్హులైన పేద వారికి విద్యుత్ బిల్లుల మాఫీ, 500 రూపాయలకు ఎల్పీజీ సిలిండర్ వంటివి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క, హైదర్ ఖాన్ గూడా, రహమత్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి గృహజ్యోతి విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి మాట్లాడారు వి. కోటమ్మ, షబానా, జహంగీర్ తదితర లబ్ధిదారులతో మంత్రి నేరుగా మాట్లాడుతూ గతంలో ఎంత విద్యుత్ బిల్లు వచ్చేదని.....? ఈసారి ఎంత వచ్చిందని...... ? అడుగగా గతంలో 738/–1000 /–268 –ఇలా బిల్లులు వచ్చేవని, ఇప్పుడు జీరో బిల్లు వచ్చిందని తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కింద నల్గొండ జిల్లాలో లక్ష 82 వేల మంది లబ్ది పొందుతున్నారని తెలిపారు. 200 రూపాయల లోపు విద్యుత్ బిల్లులు వచ్చే అర్హులైన, గృహ జ్యోతికి దరఖాస్తు చేసుకున్న వారందరూ బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాష్ట్రంలోని మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది అన్నారు. 10 రోజుల తర్వాత ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామని, ముఖ్యంగా సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇస్తామని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని చూపించి ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో మామిళ్ళ గూడెంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. 3 నెలల్లో మాన్యం చెల్కలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు కొత్త భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు ఇస్తున్నామని, 500 రూపాయలకు ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని వెల్లడించారు. వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని మంత్రి అన్నారు. అనంతరం నల్గొండలోని ఆర్య సమాజ్ ఆవరణలో నల్గొండ జిల్లా ఆర్య సమాజ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, నల్గొండ ఆర్డీవో రవి, ట్రాన్స్కో ఎస్ ఈ చంద్రమోహన్, డి ఈ వెంకటేశ్వర్లు, ఏ డి సత్యనారాయణ,ఏ ఈ రమ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## 5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో వ్యాధి బరిన పడకుండా

# పోలియో చుక్కలు వేయించాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ మార్చి 03(ప్రజాజ్యోతి): 5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో వ్యాధి బరిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలియో వ్యాధి బారినపడిన పిల్లలకు అంగవైకల్యం సంభవిస్తుందని అందువల్ల అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఐదు సంవత్సరాలలోపు



చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో సుమారు 1,61,925 మంది ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని, ఇందుకుగాను 981 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, 3,924 మంది ఉద్యోగులను పోలియో చుక్కలు వేసేందుకు నియమించడం జరిగిందని, నూటికి నూరు శాతం 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, ఫ్యాక్టరీలు, రైల్వే స్టేషన్లు,బస్టాండ్ల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని కోరారు. అంతకుముందు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి ,జిల్లా ఇమ్యునైజెషన్ అధికారి డాక్టర్ జమీర్, జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ నిత్యానంద, ఎం సి హెచ్ పి ఓ డాక్టర్ అరుంధతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంట పొలాలకు

# నష్టపరిహారం ఇవ్వాలి

**సిపిఎం మండల కార్యదర్శి వినోద్ నాయక్**

దామరచర్ల,మార్చి 03, (ప్రజాజ్యోతి): సాగునీరు అందక ఎండిపోయిన పంట పొలాలకి ప్రభుత్వం నష్టపరిహారం కల్పించాలని దామరచర్ల సిపిఎం మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్ డిమాండ్ చేశారు.ఆదివారం దామరచర్ల మండలంలోని పలు గ్రామాలు నరసాపురం, శాంతినగర్, తిమ్మాపురం, కల్లేపల్లి గ్రామాలలో సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామరచర్ల మండలంలో అనేక గ్రామాలలో సుమారు కొన్ని వందల ఎకరాలు వరి, మిర్చి, పండ్ల తోటలు చేతికందే సమయంలో పూర్తిగా ఎండిపోవడం జరిగిందన్నారు. సుమారు ఒక ఎకరాకు 25 వేల నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు దిక్కుతోచనే పరిస్థితిలో అప్పుల బాధలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దామరచర్ల మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర



ఇబ్బందులు పడుతూ రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం నుండి తాగునీరు ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి కాలం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వ యంత్రాంగము తక్షణమే ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అన్నారు. తాగునీరు సమస్య కోసం మండల స్థాయి అధికారులు స్పెషల్ అధికారులు గ్రామా కార్యదర్శులతో సమావేశం నిర్వహించి టాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించి అదే రకంగా మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రెండు పూటలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్, దయానంద్,ఎర్ర నాయక్, కోటిరెడ్డి,బాలు, విజయ్ రైతులు కామ్లా, పాండు, పర్స్య, బాలు, నాగ తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలతో... జీవితాలలో వెలుగులు

**ఎంపిటిసి సురుగు రాజమ్మ**

చౌటుప్పల్, మార్చి 3 ( ప్రజా జ్యోతి ) చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించి జీవితాలకు వెలుగులు ఇవ్వాలని ఎంపీటీసీ సురుగు రాజమ్మ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల కేంద్రన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ భాధ్యతగా 0–5 సంవత్సరం లోపు పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలను వేయించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్.ఎల్.హెచ్.పి చేగురి అనపూర్ణ, శైలజ,ఆశవర్కర్లు వడ్డేపల్లి యశోద,డాకొజీ శోభ, అంగన్వాడి టీచర్లు రాచకొండ జ్యోతి, కోయిగూర జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పోటీ పరీక్షలలో విజయం కోసం విద్యార్థుల కష్టపడి చదవాలి

కోదాడ టౌన్ మార్చి 3 ( ప్రజా జ్యోతి): జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు కష్టపడి చదవాలని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. ఉపాధ్యాయుల శిక్షణ, తల్లిదండ్రుల సహకారంతో నిరంతర శ్రమతో విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో విజయం సాధించవచ్చని అన్నారు. జయ స్కూల్ నందు నిర్వహించిన సృష్టి 2024 సైన్స్ ఎగ్జిబిషన్ నందు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కోదాడ లో నూతన ఒరవడి సృష్టించి, పోటి పరిక్షలలో విద్యార్థులు విజయం సాధించే విధంగా జయ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు. జయ స్కూల్ సృష్టి 2024 సైన్స్ ఎగ్జిబిషన్ అద్భుతంగా వుందని అన్నారు. ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక ను వెలికి



తీస్తాయని అన్నారు. ప్రతి సంవత్సరం జయ సృష్టి విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని, తమ విజయానికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. జయ స్రృష్టి 2024 లో అయోధ్య రామాలయ నమూనా అందరిని ఆకట్టుకుందిఇస్రో రాకెట్ తయారి, బోనాలు, యాదగిరి గుట్ట దేవాలయం, దయ్యాలు భయపెట్టే డెవిల్ రూం, స్పేస్ రూం , సైన్స్ అండ్ టెక్నాలజీ,



సౌర మండలం, గ్రహణాలు ఏర్పడే విధానం, మన సంస్కృతి, పండుగలు, స్మార్ట్ టౌన్ షిప్ ల నిర్మాణం, సోలార్ ఎనర్జీ, సైన్స్ ల్యాబ్ ప్రయోగాలతో పాటు బిపి, సుగర్ పరిక్షలు విద్యార్దులు నిర్వహించిన హెల్త్ క్యాంప్ లు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ డైరెక్టర్ లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

---

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

రవి నాయక్

మిర్యాలగూడ,03, ( ప్రజా జ్యోతి ): ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడవత్ రవి నాయక్ కోరారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కే ఎల్ ఎన్ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో ఉత్తమనైపుణ్యం కనపరిచిన విద్యార్థులందరికీ విప్లవ జేజేలు అన్నారు.




ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, శాస్త్రీయ విద్యా విధానాల కోసం పోరాటాలను కొనసాగిస్తూ, పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ లాంటి పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అందరూ నిలవాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తేనే లక్ష్యం చేరుకోవడంతోపాటు, కన్న తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుతాయి అన్నారు. బట్టి చదువులకు స్వస్తి చెప్పి పరీక్షలు అంటే ఎలాంటి ఒత్తిడి కి గురికాకుండా ఒక బాధ్యతతో పరీక్షలకు విద్యార్థులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కె ఎల్ ఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ కిరణ్,నరేందర్ రెడ్డి,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్,జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్, రమావత్ లక్ష్మణ్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్, కుర్ర సైదా నాయక్,సుమణ్,అఖిల్ ప్రసన్న,నాగపుష్ప,రవి నాయక్, వీరన్న,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

---

# పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

హుజూర్ నగర్, మార్చి 3 (ప్రజా జ్యోతి): పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హుజూర్ నగర్ మునిసిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి లు అన్నారు. ఆదివారం పోలియో కార్యక్రమాన్ని ప్రాంతీయ వైద్యశాల నందు మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అప్పుడే పుట్టినప్పటి నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి పుష్పలత, సి హెచ్ ఓ పద్మ, పి హెచ్ ఎన్ నూర్జహాన్, ఇందిరాల రామకృష్ణ, సంతోషం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్సీపీ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

భువనగిరి,రూరల్ మార్చ్ (ప్రజాజ్యోతి) భువనగిరి మండలంలోని రామ చంద్రాపురం గ్రామంలో ఆదివారం రోజున ఆర్సీపీ యూత్,అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు సురుపంగ చందు,సౌజన్యం తో సంధ్యా డెంటల్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.గ్రామంలోని ప్రజలు,దంత వైద్య శిబిరంలో పాల్గొని వారి,దంత సమస్యలను డాక్టర్ సుధీర్ రెడ్డి కి తెలియజేయగా పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ గ్రామ ప్రజల కొరకు ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపు 60మంది రోగులు శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారని వారందరికీ ట్యాబ్లెట్లు,టూత్ బ్రష్,టూత్ పేస్ట్ లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.అలాగే ప్రజల కోసం సేవ కార్య క్రమాలను కొంసాగిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్తల శ్రీనివాస్, ఎడమ పెంటయ్య,కొండోజు జంగాచారి,శ్రీనివాస్ చారి భువనగిరి,ఉపేందర్, కొండోజు సాయి,చింతల శ్రీశైలం,ఉగ్గి,దుర్గా ప్రసాద్, సిరికొండ తేజ,దొమ్మాటి ఉదయ్,నవీన్,దినేష్,రోహిత్, అజయ్,అనిల్,ఉదయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు

నాగారం,మార్చి 03, ప్రజా జ్యోతి: పల్స్ పోలియో రెండు చుక్కలు వేయించి పిల్లలకు నిండు జీవితాన్ని అందించాలని ఎంపీపీ కూరం మణి వెంకన్న అన్నారు.ఆదివారం నాగారం మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నపిల్లలకు వైద్య సిబ్బందితో కలిసి ఆమే పోలియో చుక్కలు వేశారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు.22 పోలింగ్ కేంద్రాలలో, 95 మంది సిబ్బంది పని చేస్తున్నారు అని అన్నారు.మండలం లో మొత్తం 2113 చిన్నారులు ఉన్నారు అని అన్నారు. మొబైల్ టీం ఇంటింటికి తిరిగి పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని సూచించారు . పిల్లలందరినీ గుర్తించి 100% పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. శాంతినగర్ లో ఎంపీడీవో శోభారాణి డి కొత్తపల్లిలో డిప్యూటీ తాసిల్దార్ షాహిన్ బేగం పనిగిరిలో ఎంపి వో శ్రీనివాస్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని వేరువేరుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ హర్షవర్ధన్,వినోద, రామచంద్రయ్య యాదగిరి, ఆశాలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఆలేరులో పల్స్ పోలియో...

కొలనుపాకలో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోక్. ఆలేరు బస్టాండులో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య.

ఆలేరు, మార్చి 03, (ప్రజాజ్యోతి): జాతీయ పోలియో దినోత్సవం మార్చి మూడు పురస్కరించుకొని ఆలేరు మండలంలో పలు గ్రామాలలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. కొలనుపాక గ్రామంలో ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోకు చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు, ఆలేరు బస్టాండులో ఏర్పాటుచేసిన పోలియో కేంద్రాన్ని సందర్శించిన ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. స్థానిక ఒకటో వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి పోలే చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారుపిల్లల చక్కటి భవిష్యత్తుకు రెండు చుక్కల పోలియోతో వారికి భద్రత కల్పించిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారులు ఉన్నారు.

# చక్కని జీవితానికి రెండు చ్కులు

తల్లిదండ్రులు పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోవాలి

పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ పార్వతి కొండ నాయక్



మఠంపల్లి మార్చి 03 ప్రజా జ్యోతి: చక్కని జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో ఉపకరిస్తాయని మఠంపల్లి ఎంపీపీ పార్వతీ కొండా నాయక్ అన్నారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.చిన్నారుల్లో వచ్చే అంగవైకల్య నివారణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే ఫల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మూడు రోజులపాటు నిర్వహించే ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ ఐదేండ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందరూ అందులో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, వార్డు అభివృద్ధి కమిటీ నాయకులు గుండగని నాగభూషణం,అంగన్వాడి టీచర్లు, వైద్యసిబ్బంది,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుంది

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ మార్చి 03(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో తోపాటు, మర్రిగూడ గ్రామంలో పర్యటించారు. ముందుగా తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న పార్కును హై మాస్ట్ లైట్లను, నిర్మాణంలో ఉన్న బైపాస్ సెంట్రల్ మీడియన్ పనులను పరిశీలించారు. అక్కడే ఉన్న కూరగాయలు, పండ్లు, పూలు అమ్మే వ్యాపారులతో మాట్లాడారు ప్రధాన చౌరస్తాలో ఉన్న పార్కు స్థలాన్ని విస్తరిస్తామని, అంతేకాక మంచి లైట్లు ఏర్పాటు చేయడమే కాకుండా, నీటి ఫౌంటెన్ ఏర్పాటు చేసి వ్యాపారులు సులభంగా వ్యాపారం చేసుకునేందుకు అనుగుణంగా ఉండేలా పెద్దనైన పొడవాటి చెట్లు నాటించి నీడ కల్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపారులతో వ్యాపారం ఎలా నడుస్తున్నదని......? ఎంత లాభం వస్తున్నదని.....? పిల్లలు, వారి చదువు? ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక గృహ జ్యోతి పథకం కింద రెండు వందల రూపాయల లోపు బిల్లు వచ్చే వారికి రాష్ట్రం ప్రభుత్వం విద్యుత్ బిల్లు మాఫీ చేసిన విషయాన్ని తెలిపారు. మార్చి 11వ తేదీ నుండి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తున్నామని, ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షలు ఇస్తున్నట్లు వెల్లడించారు. మర్రి గూడెంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. గ్రామపంచాయతీ వద్ద గృహ జ్యోతి లబ్ధిదారులతో మంత్రి మాట్లాడుతూ గృహజ్యోతి కింద అర్హులైన వారందరూ ఎలాంటి విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీని మార్చి ఒకటి నుండి అమలు చేస్తున్నదని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి జీరో బిల్లును మీటర్ నుండి తీసి లబ్ధిదారులకు అందజేశారు. మంత్రి వెంట నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో రవికుమార్, విద్యుత్ శాఖ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు పాశం రామ్ రెడ్డి,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం

**చిలుకూరు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న టీచర్లు, సిబ్బంది**



చిలుకూరు : మార్చి 3 (ప్రజాజ్యోతి): చిలుకూరు మండలంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యింది. మండల వ్యాప్తంగా 3692 మంది చిన్నారులకు గాను 23 పోలియో కేంద్రాలలో 3320 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. చిలుకూరు మండల వ్యాప్తంగా 95 శాతం నమోదైనట్లుగా వైద్యాధికారి నవ్య, సుశీలలు తెలిపారు. సోమవారం, మంగళవారం రోజుల్లో ఇంటింటికి తిరిగి మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సావిత్రమ్మ, సిహెచ్ఓ వినోద్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎమ్, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ టీచర్లు, పోలియో కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం అడ్డు కాదు

**పేద విద్యార్థులకు జానయ్య స్ఫూర్తి**

పెన్ పహాడ్ మండలం మార్చి 03(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామానికి చెందిన, కీశే"మునగలేటి చంద్రయ్య- అనసూయమ్మ ల చిన్న కుమారుడు మునగలేటి జానయ్య చదువుకునే రోజుల్లోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. కటిక పేదరికంలో జీవించాడు.గవర్నమెంట్ హాస్టల్ లోనే ఉంటూ ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో, ఎంఎస్ సి, ఎంఈడి,పూర్తి చేశాడు.ఎలాంటి కోచింగ్ లేకుండా పట్టుదలతో చదివి ఇటీవల ప్రకటించిన గురుకుల నియామక పరీక్షల లో బయాలజీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ గా, బోటనీ విభాగంలో జూనియర్ లెక్చరర్ గా ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించాడు. ఇప్పటివరకు చీదెళ్ల గ్రామం నుంచి గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్ గా ఎవరు కూడా ఈ ఉద్యోగం పొందలేదు. అలాంటి సందర్భంలో మొట్టమొదటి వ్యక్తిగా జానయ్య నిలిచారు. చదువుకు పేదరికం అడ్డు కాదని నిరుపేదల ఎందరికో స్ఫూర్తిని ఇచ్చాడు. జానయ్య ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకుంటున్న సందర్భంగా గ్రామ పెద్దలు, గ్రామ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, కుల పెద్దలు, నాయకులు, యువతి, యువకులు అభినందిస్తూ శభాకాంక్షలు తెలియజేశారు.



# లక్ష్మీ రామకోటి గీత జ్ఞాన యజ్ఞ మహోత్సవం కరపత్రం ఆవిష్కరణ



నాంపల్లి,మార్చి, 03(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయంలో నూతన ధ్వజ పున:ప్రతిష్ట, మహాశివరాత్రి ఉమా నాగలింగేశ్వర ఆలయం కళ్యాణ మహోత్సవం లక్ష్మీ రామకోటి గీత జ్ఞాన యజ్ఞ మహోత్సవం కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మార్చి 8న మహాశివరాత్రి సందర్భంగా ఉమా నాగలింగేశ్వర స్వామి ధ్వజస్తంభ పునః ప్రతిష్ట, లక్ష్మీ రామకోటి గీత జ్ఞాన యజ్ఞ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో చుక్కలు వేసి ప్రారంభించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

అడ్డ గూడూరు మార్చి 3 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడేందుకు నిండు జీవితానికి రెండు చుక్కల పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు, నేడు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఐదు సంవత్సరాల పిల్లలందరిని వారి తల్లిదండ్రులు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించుకోవాలన్నారు, అనంతరం అడ్డ గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం నుంచి నుంచి మార్చి 5వ తారీఖు వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు, ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించుకొని అంగవైకల్యం ఇతర సమస్యలు రాకుండా పోలియో చుక్కలు వేయించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, ఇటికాల చిరంజీవి ,గూడెపు పాండు, బాలెంల సాగర్,ఉడుగు మల్లేష్ హాస్పటల్ సిబ్బంది, ఆశ వర్కర్లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే కుంభం ఎల్ఓసి పంపిణీ

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 03 (ప్రజాజ్యోతి): మండలంలోని భీమనపల్లి గ్రామానికి చెందిన అబ్బసాని వెంకటయ్యకు గుండె సంబందిత వ్యాధితో నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు. వైద్య సేవల నిమిత్తం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన 1,75,000 ఎల్ఓసి చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కంటే లింగస్వామి యాదవ్ శ్రీశైలం సాయి కొండమోని కృష్ణ అబ్బసాని రమేష్ అబ్బసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## బీసీ ఫెడరేషన్ కులాల సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఎల్సోజు నవీన్ కుమార్



తిరుమలగిరి మార్చ్ 3 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఎల్సోజు నవీన్ కుమార్ ను సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎల్సోజు నవీన్ కుమార్ మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల కోసం, బీసీ సంక్షేమం కోసం నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని, తన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని సాధ్యమైనంత వరకు బీసీలకు న్యాయం జరిగేలా చూస్తానని, తనను జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్, కోశాధికారి పసుపులేటి కరుణాకర్, నాయకులకు, జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ఆయన తెలిపారు.

## ఉచిత విధ్యుత్ బిల్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం

భువనగిరి,మార్చ్ 3 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని అర్బన్ కాలనీ లో ఉచిత గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు 200యూనిట్ల లోపు ఉచిత,జీరో బిల్లు అందజేసిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి 6గ్యారంటీల ఉచిత పథకాలను అంద జేస్తామని అన్నారు.అలాగే అతి త్వరలో,భువనగిరి నియోజకవర్గం లోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఖాళీ జాగతో పాటు,5లక్షల రూపాయలు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అన్నారు.అధికారులు పేద ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలనీ ఎక్కడ కూడ లబ్ధిదారుల విషయం లో పొరపాటు జరిగిన ఊరుకునేది లేదని అన్నారు.ప్రభుత్వం తరపున అందించే సంక్షేమ ఫలాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్,వార్డు కౌన్సిలర్ లు,నాజియా రహేమాన్ కడారి ఉమా దేవి వినోద్ నాయకులు పోలిశెట్టి అనిల్ బెండ శ్రీకాంత్ ఎడమ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరూ శ్రీ కాళికామాత అనుగ్రహం పొందాలి

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

అనంతగిరి మార్చి 3(ప్రజా జ్యోతి) : ప్రతి ఒక్కరూ శ్రీ కాళికామాత అనుగ్రహం పొందాలని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం త్రిపురవరం గ్రామంలో శ్రీ కాళికా మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమీనాబాద్ గ్రామంలోని గంగమ్మ జాతర వేడుకల్లో పాల్గొని గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.శ్రీ గంగమ్మ తల్లి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొమరగిరి గోపాల కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టుముక్కల వీరారెడ్డి, అమీనాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు పూర్ణచంద్రరావు,చిత్తలూరి సుధాకర్, రామయ్య, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, గోపి,వీరబాబు,రాము,మాజీ అధ్యక్షులు రామారావు, హనుమంతరావు,గోపి,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియోరహిత భారత్ నిర్మిద్దాం

**ఎంపిటిసి మీసాల ఉపేందర్..**



పాలక వీడు, మార్చి 3 (ప్రజాజ్యోతి): రెండు పోలియో చుక్కలతో పిల్లలకు వైకల్యం రాకుండా కాపాడుకోవచ్చు అని ప్రతి ఒక్కరూ 0నుంచి5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియోరహిత భారత్ గా నిర్మించడానికి కృషి చేయాలని ఎంపిటిసి ల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ పిలుపునిచ్చారు.పోలియో ఆదివారాన్ని పురస్కరించుకొని మండలంలోని,హన్మయ్యగూడెం గ్రామంలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం బెట్టెగూడెం, పాలకవీడు గ్రామాలలో పోలియోచుక్కలకేంద్రాలను సందర్శించి మాట్లాడుతూ 5సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడానికి ప్రతీ గ్రామంలో, వాడల్లో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, జన సమూహ ప్రాంతాల్లో ప్రభుత్వం పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అని, కావున ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన భారత దేశాన్ని పోలియో రహిత దేశంగా నిర్మించేందుకు భాగస్వామ్యులు కావాలని అన్నారు.5 సంవత్సరాలలోపు పిల్లలకు అందరికీ కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులు, వైద్యసిబ్బందినికోరారు.కార్యక్రమంలోవైద్యసిబ్బంది,జయమ్మ , విజయసుశీల, అంజలి, అంగన్వాడి టీచర్స్ మనెమ్మ,ఆశ వర్కర్లు స్వాతి, ఉపేంద్ర,కవిత తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి వినతిపత్రం అందజేత



పెన్ పహాడ్ మండలం మార్చి 03(ప్రజా జ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు జలాలు పెన్ పహాడ్ మండలం చివరి ప్రాంతాలకు సాగునీరు రాకపోవటంతో రైతుల వరి పొలాలు కొన్నివందల ఎకరాలు ఎండిపోతున్నాయని వీలైనంత త్వరగా పెన్ పహాడ్ మండలానికి ఎస్సారెస్పీ సాగునీరు అందేలా చూడాలని సూర్యపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేణారెడ్డి లను కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుందూరు వెంకట్ రెడ్డి ,బండి రాంరెడ్డి, నగేష్, వెంకన్న, పాపిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**మున్సిపల్ వ్యాప్తంగా పోలియో చుక్కల కేంద్రాలు**

**ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన చంద్రారెడ్డి**



హాలియా,మార్చి3 (ప్రజాజ్యోతి): చిన్నారులు పోలియో మహమ్మారిన బారిన పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి అన్నారు.ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులోని న్యూ కిడ్స్ స్కూల్ లో పీహెచ్ సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు చుక్కలు నిండు జీవితానికి పోలియో మహమ్మారి నుంచి కాపాడుతుందని తెలిపారు.0-5 లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పోలియో చుక్కల ద్వారా అంగవైకల్యాన్ని నిర్మూలించవచ్చని చెప్పారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మూడు రోజులపాటు ఇంటింటికీ తిరిగి చుక్కలు వేసే పోలియో సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ



మునగాల మార్చి 3 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ దావఖానాలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మునగాల మండల ఎంపీపీ ఎలక విందు నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు చుక్కలు పిల్లల జీవితాలను మారుస్తాయని ఎలాంటి అంగ వైఫల్యాలు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే పోలియో రెండు చుక్కలు ఐదు సంవత్సరాలలోపు పిల్లల ప్రతి ఒక్కరికి కచ్చితంగా వేపించాలని ఆమె అన్నారు. అదేవిధంగా మెడికల్ ఆఫీసర్ రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆదివారం నుండి మార్చి 5వ తారీఖు వరకు జరిగే పోలియో చుక్కల కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## నాంపల్లిలో పల్స్ పోలియో రెండు చుక్కల కార్యక్రమం విజయవంతం

**పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**



నాంపల్లి,మార్చి, 03 (ప్రజా జ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. మండలంలో మొత్తం 27బూత్ లలో 4051మంది 0-5 సంవత్సరాల పిల్లలు ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఆదివారం ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో చుక్కలు 3780మంది పిల్లలకు పోలియో చుక్కలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. మిగిలిన పిల్లలకు మార్చి4, 5తేదీలలో స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఐదు సంవత్సరాల లోపు వయసు పిల్లలకు పోలియో చుక్కలు పూర్తి చేస్తామని తెలిపారు. మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయొద్దని ప్రతి సంవత్సరం రెండు పోలియో చుక్కలు వేయించాలని, పోలియోపై విజయం సాధించడంలో ప్రతి ఒక్కరూ పోలియో రహిత సమాజం కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు తరుణ్, ఇస్రాత్, అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేద్దాం

**పోలియోను నిర్మూలిద్దాం**

**ఎంపీపీ గోపాల్**



పాలక వీడు, మార్చి 3 (ప్రజాజ్యోతి): పాలకీడు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పోలియో చుక్కల కార్యక్రమాన్నిఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, డా.సౌమ్య తో కలిసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 5 సంవత్సరాలలోపు పిల్లలకు అందరికీ పోలియో చుక్కలు వేసి వారికి వైకల్యం రాకుండా కాపాడుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో జితేందర్ రెడ్డి, వల్లపురెడ్డి జూనియర్ అసిస్టెంట్ నరసింహారావు, వైద్య సిబ్బంది జయమ్మ అంజలి విజయ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల మండల వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య**




మునగాల మార్చి 3 (ప్రజా జ్యోతి): మునగాలమండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కొరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వట్యావుల సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్రా సైదులు, మాజీ వార్డు సభ్యులు జిల్లేపల్లి బాలకృష్ణ, సిపిఎం నాయకులు మాతంగి ఆంజనేయులు,కోట వెంకటేశ్వర్లు, మళోత్ భిక్షం, అంగన్వాడీ టీచర్ గౌతమి,ఎఎన్ఎం సుచరిత ఆశా కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ జలాలను చివరి ఆయకట్టు వరకు అందించాలి

**చివ్వెంలలో 3426 మందికి పోలియో చుక్కలు.**



చివ్వెంల,మార్చి 03(ప్రజాజ్యోతి):పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం చివ్వెంల మండలంలో 3426 మంది 0-5 సంవత్సరాలలో పిల్లలకు అధికారులు పోలియో చుక్కలు వేశారు.మండల వ్యాప్తంగా 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య అధికారులతో పాటు ఇతర అనుబంధ శాఖ అధికారులు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పోలియో చుక్కలు వేశారు.సోమవారం మంగళవారం కూడా పల్స్ పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు తీసుకోవడానికి అందుబాటులో ఉంటాయని మండల హెల్త్ అధికారిని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల డాక్టర్ భవాని,డాక్టర్ లికిత్,డాక్టర్ సారథి,సూపర్వైజర్ శిరోమణి, ఏఎన్ఎం భిక్షమమ్మ,అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు వేయించండి

**పోలియోపై విజయం సాధించండి**

**ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి**



నార్కట్ పల్లి మార్చి 3( ప్రజా జ్యోతి) ప్రతి బిడ్డ అంగ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు వేయిద్దాం.. పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి మూడో తారీఖున పోలియో చుక్కలు తప్పక వేయించుకొని, పోలియోను అంతమొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లెంల ముత్తయ్య, సైదులు, జిల్లా మలేరియా అధికారి ఆర్ దుర్గయ్య, వైద్యాధికారి జి. రామకృష్ణ, సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, రూట్ సూపర్వైజర్ ఏ సీనయ్య, కే శేఖర్ పాల్గొన్నారు.

## హత్య చేసి హంతకుడే పరామర్శించినట్టుగా...
# బిఆర్ఎస్ నేతల కాళేశ్వరం సందర్శన....

**అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టులు చూడలేదు**
**ప్రజలు ఓడించిన మారని కేటీఆర్, హరీష్ ల వైఖరి**
**ప్రాజెక్టుల సందర్శనలో ప్రజలకు క్షమాపణ చెప్పాల్సి ఉండే...**
**టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ విమర్శ**



సంస్థాన్ నారాయణపురం, మార్చి 03, (ప్రజాజ్యోతి) : బిఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించడం అంటే హత్య చేసి హంతకుడే పరామర్శించినట్టుగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ విమర్శించారు. లక్ష కోట్లు నీటి పాలు చేసినందుకు ప్రాజెక్టు సందర్శన సమయంలో తెలంగాణ ప్రజలకు కేటీఆర్, హరీష్ రావులు క్షమాపణలు చెబితే బాగుండేదని ఐలయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మంత్రులు ఏనాడూ ప్రాజెక్టులను పట్టించుకోనట్లుగా వారి పర్యటనతో స్పష్టమవుతుందన్నారు. ఆదివారం ఆయన సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కేవలం కమిషన్ల కక్కుర్తి వల్లనే సరియైన పద్ధతిలో ప్రాజెక్టులను నిర్మించలేదన్నారు. వందల ఏండ్లు ఉండాల్సిన ప్రాజెక్టులు కేవలం రెండు మూడేళ్లలోనే కుంగిపోవడమేంటని ప్రశ్నించారు. పిల్లర్లు కుంగిపోతే ప్రాజెక్టు ఎలా నిలబడుతుందని నిలదీశారు. కెసిఆర్ కుటుంబం ప్రాజెక్టులను తమ సొంత లాభాలకు వాడుకుందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజల సొమ్మును కాజేసిన కెసిఆర్ కుటుంబం నేడు నీతులు చెబుతున్నదని ఆరోపించారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించి క్షమాపణ చెప్పాల్సింది పోయి మళ్లీ మళ్లీ అబద్ధాలే మాట్లాడుతున్నారని విమర్శించారు. నల్లగొండ సభలో కెసిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బొందల గడ్డలో తోక మట్ట చూడడానికి పోయినావా అని విమర్శించి మీరెందుకు వెళ్లినట్లు అని ప్రశ్నించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎస్ఎల్బీసీ, డిండి ఎత్తిపోతల పథకం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లను విస్మరించి రాష్ట్ర సంపాదన మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుకే ఖర్చు పెట్టారని ఆరోపించారు. నల్లగొండకు ఏం చేశారని మీటింగ్ పెట్టారని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను నమ్మించేందుకు కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. మీ ప్రభుత్వం పడిపోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టు కూడా ఒక కారణమేనని వివరించారు. బిఆర్ఎస్ నేతల మాయ మాటలను ఇంకా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, నాయకులు అవ్వారి సుబ్బారావు, ముత్యాల విజయ్ కుమార్, కొలను వేణుగోపాల్ రెడ్డి, వలిగొండ మాధవ్ ,భగవంతు, పగిళ్ల రవీందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు %ఎ

## సోనియాగాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

యాదాద్రి(వలిగొండ)మార్చి 03 (ప్రజా జ్యోతి న్యూస్):తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పథకాల అమలులో భాగంగా గృహ జ్యోతి కింద్ర 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ప్రారంభించిన సందర్భంగా ఆదివారం టేకుల సోమవారం గ్రామపంచా యతీ ఆవరణంలో సోనియా గాంధీ , సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి , భువనగిరి శాసనసభ్యులకు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపతలకు కాంగ్రెస్ పార్టీ గ్రామా శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేగూరి బిక్షపతి మాజీ ఎంపీటీసీ, గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ఎమ్మార్పీఎస్ (టిఎస్) దామరచర్ల మండల అధ్యక్షుడిగా గద్దల సత్యం

దామరచర్ల,మార్చి 03, ( ప్రజా జ్యోతి ): ఎమ్మార్పీఎస్ (టిఎస్ ) దామచర్ల మండల అధ్యక్షుడిగా మండలంలోని ఇర్కిగూడెం గ్రామానికి చెందిన గద్దల సత్యం మాదిగను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు రామంజి సైదులు నియామక పత్రం అందజేశారు. ఆదివారం స్థానికంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామంజి సైదులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశానుసారం దామరచర్ల మండల అధ్యక్షుడిగా సత్యంను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాల అభివృద్ధి కోసం, సమస్యలపై పోరాడుతానని అన్నారు. ఈనెల 17న నల్లగొండలో జరిగే సమావేశానికి వేలాదిగా తరలివచ్చి విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలకొండ సత్యం, అనూక్, బలుగురి పాల్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కలతో సంపూర్ణ ఆరోగ్యం

**బోయ ఇందిరా సంజీవ**



చౌటుప్పల్, మార్చి 3( ప్రజా జ్యోతి ) పల్స్ పోలియో చుక్కలు పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం కలిగిస్తాయని ఎంపీటీసీ బోయ ఇంద్ర సంజీవ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామం లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని బోయ ఇందిరా సంజీవ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను వేయించాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్, ఎమ్.ఎల్. హెచ్. పి. జ్యోతి, ఆశ వర్కర్లు సుజాత, లలిత, అంగన్వాడీ టీచర్లు శోభ, శిరీష,రమాదేవి, జయమ్మ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జయవీర్



నిడమనూరు, మార్చి 03(ప్రజాజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఊట్కూరు గ్రామానికి చెందిన నర్సింగ్ శేఖర్,నర్సింగ్ రాములు ఇద్దరు మృతి చెందడంతో విషయం తెలుసుకొని ఆదివారం సాయంత్రం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఊట్కూరు గ్రామానికి చేరుకుని రెండు కుటుంబాల పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, కార్యకర్తల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి,ఊట్కూరు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్,నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడుఅంకతి సత్యం ,తాజా,మాజీ సర్పంచ్ లు నర్సింగ్ విజయ్ ,కొండా కృష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి, ముంగిజ్యోతి శివమారయ్య,బత్తిని కోటయ్య, నర్సింగ్ శ్రీను, నర్సింహ్మ,రవి, సైదులు, రమేష్, గోవర్ధన్,బాషిపాక నాగయ్య,సతీష్,తదితరులు ,పాల్గొన్నారు.

## సమాజానికి సేవతో దేశం అభివృద్ధి

**ఎన్ఎస్ఎస్ విభాగ అధికారి శ్రీనివాస రావు**




గరిడేపల్లి మార్చి 03(ప్రజా జ్యోతి): సమాజానికి సేవ చేస్తే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఎన్ఎస్ఎస్ విభాగ అధికారులు శ్రీనివాస రావు, డాక్టర్ నగేష్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కాల్వపల్లి గ్రామం లో హుజుర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం %×,××% ల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక శిక్షణ శిభిరం 3వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కాల్వపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పరిసరాలను, తరగతి గదులను శుభ్రపరిచారు. అదేవిధంగా గ్రామంలోని 1,2వ వార్డులతో పాటు బొడ్రాయి బజారు లో పరిశుభ్రత, పారిశుధ్యం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆదివారం ప్రారంభం అయిన పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఉత్తమ కౌన్సిలర్ కోట మధు



కోదాడ టౌన్ మార్చి 3 ( ప్రజా జ్యోతి): కోదాడ మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ కోట మధు ను సివి రామన్ అకాడమీ సాంస్కృతిక సంస్థ తెలంగాణ రాష్ట్ర ఉత్తమ కౌన్సిలర్‌గా అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర రాజధాని హైదరాబాదు లోని హరిహర కళాభవన్‌లో నిర్వహించిన ఉత్తమ సేవా పురస్కారాల ప్రధానోత్సవంలో ఆయన నిర్వాహకుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న కౌన్సిలర్ కోట మధును 22వ వార్డు వాసులు మిత్రులు బంధువులు తోటి కౌన్సిలర్లు అభినందించారు

## చక్కని జీవితానికి రెండు చుక్కలు

**ఎంపీటీసీ మామిడి రెవతి పరందాములు**



పెన్ పహాడ్ మండలం మార్చి 03(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా,పెన్ పహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీటీసీ సభ్యులు మామిడి రేవతి పరంధాములు ప్రారంభించి మాట్లాడారు. చక్కని జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం గ్రామపంచాయతీ సమీపంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.మూడు రోజులపాటు నిర్వహించే ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ ఐదేండ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామన పల్స్ పోలియో



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 03 (ప్రజాజ్యోతి): మండల వ్యాప్తంగా ప్రాదమిక ఆరోగ్య కేంద్రం నేతృత్వంలో 40 బూత్ రూట్స్ ద్వార 0-5 సంవత్సరల 4170 మంది పిల్లలకు పోలియో వ్యాక్సిన్ అందించుట లక్ష్యంగా పల్స్ పోలియో మున్సిపల్ ఛైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ మండల వైద్యాధికారులు డా.శ్రీవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి అపోహాలు లేకుండా తల్లిదండ్రులు తప్పక పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయించాలని కోరారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతారెడ్డి సూపర్ వైజర్ రాజెశ్వరి, రూట్ సూపర్ వైజర్ ఎమ్.ఏ బేగ్ లక్ష్మణ్ బాబు గోపాల్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డ వారి రిసెప్షన్ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



చిలుకూరు మార్చి 3 (ప్రజా జ్యోతి): చిలుకూరు మండల కేంద్రంలో ని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో దొడ్డ రమేష్ బాబు గారి కుమారుని వివాహ రిసెప్షన్ మహోత్సవంలో కోదాడ మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.